# వాస్తవం

శనివారం 07.02.2026

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## ఆరోసారి ఛాంపియన్‌గా టీమిండియా



పురుషుల అండర్-19 వన్డే వరల్డ్‌కప్‌లో భారత కుర్రాళ్లు టైటిల్ పట్టేశారు. తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన భారత జట్టుకు ఆరో టైటిల్ కట్టబెట్టారు. ఇంగ్లండ్‌తో ఫైనల్లో ఓపెనర్ వైభవ్ సూర్య వంశీ(175) విధ్వంసక శతకంతో విరుచుకుపడగా.. బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. అంబ్రిష్(3-56) విజృంభించగా100 పరుగుల తేడాతో ప్రత్యర్థిని మట్టికరిపించింది. 174కే ఏడు వికెట్లు పడినా.. టెయిలెండర్ ఫాల్క్‌నర్(115) వీరోచిత సెంచరీ బాదినా సరిపోలేదు. కనిష్క్ ఓవర్లో ఖిలాన్ పటేల్ డైవింగ్ క్యాచ్ అందుకోగా ఆరోసారి అండర్-19 ఛాంపియన్‌గా నిలిచింది టీమిండియా.

# వైభవ్ విధ్వంసం

- ఇంగ్లండ్‌పై చిచ్చరపిడుగు శతక గర్జన
- అండర్ 19 ఫైనల్లో సూర్యవంశీ రికార్డ్ సెంచరీ



11లో..

# కాంగ్రెస్‌తోనే పట్టణాల సమగ్రాభివృద్ధి

**కార్పొరేషన్లు, మున్సిపాలిటీల రూపు రేఖలను మార్చేందుకు చిత్తశుద్ధితో కృషి**

**ఓర్వలేక స్వార్థ రాజకీయాల కోసం ప్రభుత్వంపై కొందరి దుష్ప్రచారం**

**రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**




**వాస్తవం : హైదరాబాద్:** రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని తాండూర్, వికారాబాద్, చేవెళ్ల మున్సిపాలిటీల్లో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..... బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల రూపు రేఖలను మార్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని వివరించారు. పట్టణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతో ప్రణాళికాబద్ధంగా అడుగు ముందుకేస్తోందన్నారు. ఓవైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూనే.... మరో వైపు అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా నెరవేర్చుతామని,ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు.రైతులు, మహిళలు, యువత... ఇలా అన్ని వర్గాల సంక్షేమం, సాధికారతను మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తున్నామన్నారు. ఇప్పటికే 70వేలకు పైగా ప్రభుత్వోద్యోగాలను భర్తీ చేశామన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్ మెంట్ ఆర్డర్లు ఇచ్చి 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యం చేశామన్నారు. నేటి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా తెలంగాణ యువతను తీర్చిదిద్దే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందన్నారు. స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి వారిని అత్యుత్తమ మానవ వనరులుగా తీర్చి దిద్దుతున్నామన్నారు. అన్ని రంగాల్లోనూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తెలంగాణను తీర్చి దిద్దుతుంటే... కొందరు ఓర్వలేక తమ స్వార్థ రాజకీయాల కోసం, ఈ ఎన్నికల్లో తమ ఉనికిని కాపాడుకునేందుకే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి, ధారాసింగ్ పాల్గొన్నారు.

# గర్భాన్ని కొనసాగించాలని ఒత్తిడి చేయలేం

**బిడ్డను కనాలో వద్దో నిర్ణయించుకునేహక్కు మహిళలకు ఉంటుంది**

**30 వారాల గర్భం తొలగించుకునేందుకు బాలికకు సుప్రీంకోర్టు అనుమతి**



ఒక మహిళను తన ఇష్టానికి వ్యతిరేకంగా గర్భం కొనసాగించాలని ఒత్తిడి చే యలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తన 30 వారాల గర్భాన్ని తొలగించు కోవడానికి ఓ బాలికకు కోర్టు అనుమ తి ఇచ్చింది.

**న్యూఢిల్లీ :** ఒక మహిళను తన ఇష్టానికి వ్యతిరేకంగా గర్భం కొనసాగించాలని ఒత్తిడి చేయలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తన 30 వారాల గర్భాన్ని తొలగించుకోవడానికి ఓ బాలికకు కోర్టు అనుమతి ఇచ్చింది. ఆ బాలిక తన గర్భాన్ని తొలగించుకోవడానికి (మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ-ఎంటీపీ) అనుమతిని నిరాకరిస్తూ ఆమె తన గర్భాన్ని కొన సాగించాలని, ప్రసవం తర్వాత పుట్టే శిశువును దత్తతకు ఇవ్వవచ్చని ఆదేశి స్తూ బాంబే హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వం లోని సుప్రీంకోర్టు ధర్మాసనం పక్కనపె ట్టింది. ఒక మహిళ ఇష్టానికి విరుద్ధంగా తన గర్భధారణను పూర్తిచేసుకోవాలని ఏ న్యాయస్థానం ఒత్తిడి చేయలేదని సుప్రీంకోర్టు తెలిపింది. బిడ్డను కనాలో వద్దో నిర్ణయించుకునే హక్కు మహిళలకు ఉంటుందని న్యాయస్థానం తెలిపింది.

### ఆమె అభీష్టం మేరకే..

పిటిషనర్ అయిన బాలిక తన 17 వ ఏట గర్భం దాల్చింది. ఇప్పుడామె వయసు 18 ఏండ్ల నాలుగు నెలలు. ఆమె గర్భధారణ 30 వారాలు దాటింది. ఓ స్నేహితుడితో ఉన్న సంబంధం వల్లే ఆమె గర్భాన్ని దాల్చిందని, గర్భాన్ని కొన సా గించడం ఆ బాలికకు మానసికం గా, శారీరకంగా చాలా బాధాకర మని కోర్టు పేర్కొన్నది. గర్భాన్ని తొలగించుకోవడానికి అనుమతిస్తే బాలిక ప్రాణానికి ముప్పు ఉంటుందని మెడికల్ బోర్డు నివేదికలో ఎక్కడా సూచించలేదని కోర్టు తెలిపింది. అయితే బాంబే హైకోర్టు మాత్రం బిడ్డను కని దత్తతకు ఇవ్వాలని ఆదేశించింది. అక్రమ సంతానం పుట్టడం వల్ల కలిగే సామాజిక కళంకం కారణంగా గర్భాన్ని కొనసాగించమని బలవంతం చేయడం తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేస్తుందని బాలిక తరపు న్యాయవాది వాదించారు. ఉభయ పక్షాల వాదనలు విన్న ధర్మాసనం అక్రమ సంబంధంతో ఏర్పడిన గర్భాన్ని కొనసాగించడం అన్నది బాలిక ఇష్టాయిష్టాలపైనే ఉంటుందని స్పష్టం చేశారు. గర్భాన్ని తొలగించాలా వద్దా అన్న నిర్ణయానికి రావడానికి ధర్మాసనానికి కొంత సమయం పడుతుందని ఆమె వెల్లడించారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు

**మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోండి..**

**అసెంబ్లీ స్పీకర్‌కి సుప్రీంకోర్టు ఆదేశం**

**ఢిల్లీ, ఫిబ్రవరి 6 :** తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో శుక్రవారం జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్ , బీజేపీ (దీజ్రూ) దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు. అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా (సానుకూలంగా) ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ అమలు చేయలేదని మహేశ్వర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన దాఖలు



చేసిన ఈ ధిక్కరణ పిటిషన్‌ను కూడా ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మూడు వారాల గడువులోగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. కోర్టు పర్యవేక్షణలో ఉన్న ఈ కేసు తెలంగాణ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

**కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్:** మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుంటానని చెప్పారు. తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుందని కవిత వ్యాఖ్యానించారు. ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో తనకు ఒరిగిందేమీ లేదని స్పష్టం చేసిన కవిత.. భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణం పూర్తిగా ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎందుకు ప్రచారం చేయడం లేదని కవిత ప్రశ్నించారు. జాగృతి సంస్థ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో హరీశ్ రావు ఎందుకు తిరుగుతున్నారని నిలదీశారు. అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికే ఎందుకు పరిమితమయ్యారని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు.తనపై విమర్శలు చేస్తున్న వారిపై కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'గుంటనక్క, గూఢచారి' వంటి పేర్లు వారికి నప్పుతాయి కాబట్టే అలా పిలుస్తున్నానన్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తాను కూడా మౌనంగా ఉండబోనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తన రాజకీయ వ్యూహం మరింత స్పష్టంగా ఉంటుందని, కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతుందని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.



మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత వెల్లడించారు. తన రాజ కీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుం టానని చెప్పారు.

# వచ్చే భక్తులకు సాఫీగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వేములవాడలో శివరాత్రికి చేస్తున్న ఏర్పాట్ల పరిశీలన**

**వాస్తవం : వేములవాడ**

మహా శివరాత్రి జాతర సందర్భంగా వచ్చే భక్తులకు సాఫీగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు.ముందుగా వీఐపీ దర్శనాల కోసం చేసిన ప్రత్యేక ద్వారం,బారికేడింగ్‌ను పరిశీలించి శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఈ రాజేష్‌కు సూచనలు చేశారు.క్యూ లైనుపరిశీలించి,నీటి సదుపాయం ఏర్పాట్లను సందర్శించి ఎక్కువ చోట్ల తాగునీటి పాయింట్లు పెట్టి భక్తులకు అందించాలని సూచించారు. అక్కడి నుంచి నూతన బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో స్వామివారి ప్రసాదం కౌంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కళ్యాణకట్టను పరిశీలించి పలు సూచనలు చేశారు.మొబైల్ టాయిలెట్ల సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు.



జాతర వైభవంగా నిర్వహించాలి

మహా శివరాత్రి సందర్భంగా స్వామి వారి ఆలయాన్ని పూల అలంకరణతో అందంగా ముస్తాబు చేసి.. జాతరను వైభవంగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.పార్కింగ్ స్థలం వద్ద కోడెల టికెట్ కౌంటర్,పందిర్లు,శివార్చన స్టేజీ పరిశీలించారు. మహా శివరాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈపరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్ డిఓ రాధాభాయి, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, తదితరులు ఉన్నారు.

# 18వార్డు అభివృద్దే లక్ష్యంగా పని చేస్తా

**గాయ సంతోష్ కుమార్**

**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**

చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో ప్రాంతాలు ఏళ్ల తరబడి వసతులేక నలుగుతున్నాయి.ప్రజలకు హామీ ఇచ్చారు ఈ ఏ సమస్యల పై నా.రాజీ లేని పోరాటమే,తన రాజకీయ మార్గమని 18వ వార్డు అభ్యర్థి అయిన గాయ సంతోష్,స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ,పేద ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంట్టూ పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఏపోరాటంలో అయినా.తాను కీలక పాత్ర పోషించానని,అదే ఉద్యమ స్ఫూర్తితో నేటికీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతా అని గుర్తు చేశారు.మాటల్లో కాదు పనితోనే రాజకీయాన్ని నిరూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గాయ సంతోష్ మాట్లాడుతూ, ఒక్కసారి అవకాశం ఇవ్వాలని సింహం గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు,ఒకసారి అవకాశం ఇవ్వండిప్రజలు నన్ను ఆశీర్వదించి సింహం గుర్తు కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే, ఈ వార్డును అభివృద్ధి దారిలో నిలబెడతాను అని పిలుపునిచ్చారు.అలాగే ఆశీర్వాదంతో ప్రజల ముందుకు వస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రతి పేదవాడి ఇంటికి అందేలా తీసుకొస్త అని స్పష్టం చేశారు ప్రజలెనా దైవం అంటున్న గాయ సంతోష్.



# ఉప్పల్ నియోజకవర్గంలోని కాపులంతా ఏకం కావాలి



**రాష్ట్ర కాపు సంఘం చీఫ్ అడ్వైజర్స్**

**గడ్డం రవికుమార్,ఎస్ వైకుంఠ రావులు**

**వాస్తవం : ఉప్పల్**

ఉప్పల్ నియోజకవర్గంలో కాపులంతా ఏకం కావాలని రాష్ట్ర కాపు సంఘం చీఫ్ అడ్వైజర్స్ గడ్డం రవికుమార్, ఎస్.వైకుంఠ రావులు పిలుపునిచ్చారు.రామంతపూర్, సాయి కృష్ణ నగర్ లోని కాపు కమ్యూనిటీ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నియోజకవర్గం లోని కాపులంతా ఏకం కావాలని సమస్యల సాధనకు పాటుపడాల్సిన అవసరం ఉందని సూచించారు.కాపులకు ఏ సమస్య వచ్చినా తాము వెన్నంటూ ఉండి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని కాపులందరినీ సంఘటితంగా చేసేందుకు అవసరమైన సమావేశాలు ఏర్పాటు చేయాలని నాయకులకు సూచించారు. నియోజకవర్గంలోని కాపులంతా తమ సత్తా చాటాలని కోరారు.రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో కాపులకు న్యాయం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా కాపు సంఘం నేతలు అడ్వైజర్స్ గడ్డం రవికుమార్,వై వైకుంఠ రావులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులుడి. కామేశ్వరరావు,ఎన్.వైకుంటరావు,వి.మిన్నారావు,వి.టి నాయుడు,వి,ప్రతాప్,వి.వాసుదేవ రావు,బి.దేవ,ఎం.వాసు, కె.లక్ష్మీనారాయణ,బి.కాంతారావు,బి.విశ్వనాథం,బి.బాలకృష్ణ, బి.వెంకట్‌రావు,బి.శ్రీనివాసరావు,బి.తిరుపతిరావు,వి.మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

**రామగుండం కార్పొరేషన్ 41 డివిజన్ భాజపా అభ్యర్థి**

## సాయి ప్రదీప్ జోరుగా ప్రచారం



**వాస్తవం : గోదావరిఖని**

రామగుండం కార్పొరేషన్ 41వ డివిజన్ లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న యువకుడు విద్యావంతుడు, సేవా గుణం కలవాడు చుక్క సాయి ప్రదీప్ చేస్తున్నటువంటి గడపగడప కు ప్రచారానికి డివిజన్ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. తనను గెలిపిస్తే డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాను అని సాయి ప్రదీప్ వివరించారు.అలాగే కేంద్రంలో భారతీయ జనతా పార్టీ,ప్రభుత్వం చేసే పనులు,నిరుపేదలకు అందే పథకాలు,లబ్ధిదారులకు చేకూరే ప్రయోజనాలు,పార్టీ మేనిఫెస్టో వివరిస్తూ డివిజన్ అభ్యర్థి సాయిప్రదీప్ ముమ్మర ప్రచారం సాగించారు.తనను గెలిపిస్తే డివిజన్ ప్రజలకు అన్నివేళలా అండగా ఉంటూ ప్రజాసేవే-శ్రీరామరక్ష అనే ధ్యేయంతో పని చేస్తాను అన్నారు.ప్రతి గడపగడపకు వెళ్లి అన్న,తమ్ముడు సోదర భావంతో అక్కున చేర్చుకొని ఒక్క అవకాశం ఇస్తే ప్రజా సేవకునిగా పని చేస్తానని హామీ ఇస్తున్నారు.భారతీయ జనతా పార్టీ తరపున కమలం పువ్వు, గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ఒక సేవకునిగా పనిచేసే అవకాశం కల్పించాలని అభ్యర్థించారు.అలాగే తనను గెలిపిస్తే డివిజన్‌లో ఉన్నటువంటి ప్రజల ఇంటిలో మనిషిలా మెదులుతూ అండగా ఉంటానని,ఈ సందర్భంగా, చుక్కా సాయి ప్రదీప్ వివరించారు.

# వేములవాడ బీజేపీకి భారీ షాక్

**కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు**

**కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు సాయిని అనిల్**

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వాస్తవం : వేములవాడ**

మున్సిపల్ ఎన్నికల ముందు వేములవాడ బీజేపీ గట్టి ఎదురు దెబ్బ తగిలింది.వేములవాడ పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు సాయిని అనిల్‌తో సుమారు 30 మందితో రాష్ట్ర ప్రభుత్వం విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని సూచించారు.గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని విస్మరించిందని అన్నారు.వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, అభ్యర్థులు పాల్గొన్నారు.

# 14వ వార్డులో జనసేన అభ్యర్థి స్వాతి సుధాకర్ ప్రచారం

### గబ్బర్ సింగ్ టీం పాల్గొనడంతో ప్రచారానికి జోరు
### మౌలిక వసతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా హామీ

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

సిద్ధిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 14వ వార్డు జనసేన పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి జంగం స్వాతి సుధాకర్ గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం వార్డులో విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో సినిమా నటులు 'గబ్బర్ సింగ్ టీం' ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బృందం సభ్యులు అభ్యర్థితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గబ్బర్ సింగ్ టీం సభ్యులు మాట్లాడుతూ... వార్డులోని ప్రతి వీధి, ప్రతి సమస్యపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి జంగం స్వాతి సుధాకర్ అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం గజ్వేల్‌కు రావడం జరిగిందని వారు పేర్కొన్నారు. 24 గంటలు వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రతి సమస్యను తన సొంత సమస్య



గా భావించి పరిష్కరించే తత్వం స్వాతి సుధాకర్ సొంతం అన్నారు. వార్డులో పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్లు, విద్యుత్ సమస్యలు, తాగునీటి (నల్ల) సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు అందేలా చొరవ చూపుతారని హామీ ఇచ్చారు. సామాన్యుడి గొంతుమున్సిపాలిటీలో వినిపించాలన్నా గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి జంగం స్వాతి సుధాకర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీనాయకులు,కార్యకర్తలు,వార్డుప్రజలుపాల్గొన్నారు.

### రెడ్డి శ్మశాన వాటికను
# వైకుంఠధామంగా తయారు చేస్తాం
### కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్



వాస్తవం : ఉప్పల్

నాచారం డివిజన్ లో రెడ్డి సంఘం వారి రెడ్డి స్మశాన వాటికలో రూ,58 లక్షల వ్యయంతో,జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ రెడ్డి సంఘం నాయకులతో అధికారులతో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఇంకా ఏం అవసరం ఉన్నా అధికారులకు తెలియజేయాలని అధికారులకు తక్షణమే ఇంకా ఏమైనా నిధులు అవసరం ఉంటే ప్రతిపాదనలు తయారు చేయించాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఉమామహేశ్వరి వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్,రెడ్డి సంఘం అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ రెడ్డి,రమణారెడ్డి,శంకర్ రెడ్డి,మోహన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి,హరినాథ్ రెడ్డి,వెంకట్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,నర్సిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బడికి రావాలంటే భయమేస్తుంది సారు

### చిన్న తప్పిదాలకే పెద్ద శిక్షలేస్తున్న ఉపాధ్యాయులు
### శారీరక శిక్షలు లేవంటున్నారు -దెబ్బలతో చంపేస్తున్నారు
### మండల ఎంఈఓకి వినతిపత్రం సమర్పించిన
### పలు విద్యార్థి సంఘ నాయకులు

వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లామందమర్రి మండలంలోని పొన్నారం జడ్పిహెచ్ఎస్ హై స్కూల్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఒక ఉపాధ్యాయుడు,విద్యార్థుల పట్ల ప్రదర్శిస్తున్న ప్రవర్తన గత కొంతకాలంగా తీవ్ర భయాందోళన కలిగిస్తుందన్నారు.సదరు ఉపాధ్యాయుడు తరగతి గదిలో చెప్పే పాఠాలు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా చెప్పడం లేదని విద్యార్థులు తరచూ వాపోతున్నారు.పాఠ్యాంశాలు స్పష్టంగా వివరించకపోవడం వల్ల విద్యార్థుల చదువు పూర్తిగా దెబ్బతిని,వారి బంగారు భవిష్యత్తు అయోమయ పరిస్థితిలోకి మారనుంది.అంతేకాకుండా,రాయడంలో గాని,చదవడంలో గాని చిన్న తప్పిదాలు దొరలిన కూడా..ప్రతిరోజూ విద్యార్థులను ఇష్టం వచ్చినట్లుగా శారీరకంగా దండిస్తూ..విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.వీరి విపరీత దండన కారణంగా..పాఠశాలకి రావడానికి కూడా కొంతమంది విద్యార్థులు భయపడే పరిస్థితి ఏర్పడింది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు భద్రత,ఆత్మవిశ్వాసం, సానుకూల విద్యా వాతావరణం అందించాల్సిన అవ



సరం ఉన్నప్పటికీ,ఈ ఉపాధ్యాయుడి ప్రవర్తన వల్ల ప్రశాంతమైన పల్లె పాఠశాలలో పూర్తిగా విరుద్ధమైన పరిస్థితులు నెలకొన్నాయి.ఇది విద్యార్థుల మానసిక స్థితికి, అదేవిధంగా ఆరోగ్యానికి, భవిష్యత్తుకు తీవ్ర నష్టం కలిగించే విషయం.శారీరక శిక్షలు చట్టపరంగా నిషేధించబడినవని తెలిసి కూడా అవి కొనసాగుతున్నాయంటే.. ఇది అత్యంత దురదృష్టకరం. అందువల్ల, ఈ విషయాన్ని అత్యంత సీరియస్ గా పరిగణించి, సంబంధిత ఉపాధ్యాయుడి పై తక్షణమే విచారణ గావించి చట్టపరమైనచర్యలు తీసుకొని ఆ ఉపాధ్యాయున్ని సస్పెండ్ చేయవలసిందిగా కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పాఠశాలలో విద్యార్థులకు సురక్షితమైన,విద్యా వాతావరణం కల్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# కరెంట్ షాక్‌తో పాడి గేద మృతి



వాస్తవం : కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బయ్యారం గ్రామానికి చెందిన పసుల భానుప్రసాద్ యొక్క పాడి గేద కరెంట్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది.మేతకు వెళ్లిన గేద వాగులో నీరు తాగేందుకు వెళ్లిన సమయంలో కరెంట్ షాక్‌కు గురై మృతి చెందినట్లు బాధిత రైతు తెలిపారు.మృతి చెందిన పాడి గేద విలువ సుమారు రూ.55 వేల వరకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనతో తనకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని వాపోయారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు పరిశీలించి, ప్రభుత్వం నుంచి తగిన పరిహారం అందించాలని బాధితుడు కోరుతున్నారు.

# మోసపోకండి..గోసపడకండి

### కాంగ్రెస్,బిజెపిలకు బుద్ధి చెప్పండి
### మాజీ మంత్రి కెటీఆర్

వాస్తవం : వేములవాడ

మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి ప్రజలు మోసపోయి గోసపడవద్దని మాజీ మంత్రి,భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్,సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. వేములవాడ లో మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో శుక్రవారం కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..2023లో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మి ప్రజలు ఓటు వేసి రెండు సంవత్సరాలుగా గోసపడుతున్నారన్నారు. ఇప్పటికే మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టారని, 6 గ్యారంటీలు అమలు చేయడం లేదన్నారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఎందుకు ఇవ్వడం లేదని, మహిళలకు రూ. 2500 ప్రతినెల ఎందుకు ఇవ్వడంలేదని, విద్యార్థినిలకు స్కూటీలు ఇచ్చారా అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో 70 లక్షల మంది రైతులకు రైతుబంధు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు అని ప్రజలను మోసగిస్తుందని మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తూ మగవారికి డబుల్ చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్, బిజెపి వాళ్లు ఓట్లకు వేలాది రూపాయలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారని బరాబర్ డబ్బులు తీసుకోండని, ఓటు మాత్రం కారు గుర్తుకు వేయాలన్నారు.రాజన్న ఆలయానికి బండి ఒక్క రూపాయి అయినా తెచ్చాడా..?వేములవాడ రాజన్న ఆలయానికి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ఒక్క రూపాయి అయినా అభివృద్ధి కోసం కేటాయించారా అని కేటీఆర్ ప్రశ్నించారు. రెండుసార్లు ఎంపీగా గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా ఆలయ అభివృద్ధికి కేటాయించలేదన్నారు. ఎన్నికలు రాగానే దేవుళ్ళ పేరుతో రాజకీయం చేయడం





బండికి అలవాటైపోయిందన్నారు. ఏం చేశారని బిజెపికి ఓటు వేయాలో ప్రచారంలో బీజేపీ నాయకులను నిలదీయాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జి చల్మేడ లక్ష్మీ నరసింహారావు, బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

**అదనపు కలెక్టర్ స్థానిక రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ**

**వాస్తవం : గోదావరిఖని అర్బన్**





ఎన్ టి పి సి,పి టి ఎస్ కాకతీయ కళ్యాణ మండపంలో ప్రిసైడింగ్ అధికారులకు ,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు రెండవ విడత శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్లు, అభ్యర్థులు,ఏజెంట్లు,సిబ్బంది అందరినీ సమన్వయం చేసుకుంటూ పోలింగ్ సాఫీగా జరిగేలా ప్రిసైడింగ్ అధికారులు చూడాలని అన్నారు.పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారులు ,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులతో పాటు ఇతర సహాయక సిబ్బంది కూడా ఉంటారని అన్నారు. ఓటరు ఒరిజినల్ గుర్తింపు కార్డు పరిశీలించిన తరువాతనే ఓటు వేయడానికి అనుమతించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా శిక్షకులు కేడం శ్రీనివాస్ ,జె.శ్రీనివాస్‌లు పోలింగ్ రోజు ప్రిసైడింగ్ అధికారులు , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు,రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు,సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి

# మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటా

**కాంగ్రెస్ అభ్యర్థి తుపాకుల మీనా**

**వాస్తవం : ఆందోల్**



ఆందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి తుపాకుల మీనా సునీల్ కుమార్ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.గడప గడపకు తిరుగుతూ, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించి, ప్రజలతో నేరుగా మమేకమవుతూ ప్రచారం ముందుకు సాగింది.గతంలో ఉన్న వారిని చూశారు..ఇప్పుడు వచ్చే వ్యక్తిని చూడండి.మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకునే కర్తవ్యం నాది అని భరోసా ఇచ్చారు. 9వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి,దామోదర్ సార్‌కు గిఫ్టుగా ఇవ్వాలనివార్డు ప్రజలను మనస్ఫూర్తిగా అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో తుపాకుల సునీల్ కుమార్, శేఖర్, కన్నా అనిల్ రాజ్, పుట్నాల బాలరాజ్, మైనుద్దీన్, రెడ్డిపల్లి శ్రీనివాస్, సాయికిరణ్, కుమార్, కైసర్, సుధాకర్, మహబూబ్, వినోద, షబానా పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆగాపే ట్రస్ట్ ఆర్థిక సాయం

**వాస్తవం : దౌల్తాబాద్**



దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట గ్రామానికి చెందిన అక్కముల కనకయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో సతమతమవుతున్నారు. కనకయ్య మృతితో భార్య కవిత, ముగ్గురు కూతుళ్లు శ్రావణి, శ్రీవల్లి, లక్ష్మీ దయనీయ స్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ దౌల్తాబాద్ మండల యువజన అధ్యక్షులు నర్ర రాజేందర్ పిలుపుమేరకు ఆగాపే సంపూర్ణ సువార్త సంఘం ట్రస్ట్ స్పందించింది.ట్రస్ట్ సభ్యులు నర్ర నవీన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.75 వేల ఆర్థిక సాయాన్ని అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా నర్రా రాజేందర్, నర్రా నవీన్ మాట్లాడుతూ కనకయ్య కూతుళ్ల చదువు ఖర్చులకు భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డాకూరి నాగేశ్వర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, జేఎన్‌టీయూ ప్రిన్సిపల్ ప్రభాకర్, రాకేష్ ఆర్ పావుల్, జె. స్వామి, సల్ల స్వామి, నరేష్, సామేలు, నర్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**ఇంటింటి ప్రచారంలో 3వ వార్డ్ కాంగ్రెస్**

# అభ్యర్థి మర్రి అరుణకుమారి



**వాస్తవం : ఆందోల్**

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మర్రి అరుణకుమారి ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.గత వారం రోజులుగా మూడవ వార్డులోని వాడ వాడ తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాడు అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు . ఓటు వేసి గెలిపించాలని హస్తం గుర్తుకు ఓటు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని ఆమె 3వ వార్డ్ ఓటర్లను అభ్యర్థించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

**ఇంటింటి ప్రచారంలో 12వ వార్డ్**

# కాంగ్రెస్ అభ్యర్థి నాని సరస్వతి



**వాస్తవం : అందోల్**

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కోరబోయిన సరస్వతి(నాని) ఇంటింటి ప్రచారంలో ముందున్నారు.గత వారం రోజులుగా వార్డులోని వాడ వాడ తిరుగుతూ ఓటను అభ్యర్థిస్తున్నారు.ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ అభివృద్ధిలో ఎప్పుడు విస్మరించలేదని,వాడు అభివృద్ధికి పాటుపడుతూ అయిదు సంవత్సరాలుగా వాడు అభివృద్ధి కోసం పాటుపడుతున్నామన్నారు,గతంలో నన్ను ఈ వాడు నుండి గెలిపించినందున ఇంకా కొన్ని పెండింగ్ పళ్ళు ఉన్నాయని వాటిని మొత్తం పరిష్కరిస్తామని మా తల్లిగారైన సరస్వతికి ఓటు వేసి గెలిపించాలని హస్తం గుర్తుకు ఓటు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని నాని 12వ వార్డ్ ఓటర్లను అభ్యర్థించారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కమిషనర్ ఆదేశాలు బేఖాతరు

**అధికారుల సొంత పోకడలతో పాలన అస్తవ్యస్తం : పుస్తకాల నర్సింగ్ రావు**

**వాస్తవం : రాజేంద్రనగర్**

రాజేంద్రనగర్ జోన్ జిహెచ్ఎంసి అధికారులు కమిషనర్ ఇచ్చిన ఆదేశాలను కూడా పట్టించుకోకుండా బేఖాతరు చేస్తున్నారని సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ పుస్తకాల నర్సింగ్ రావు ఆరోపించారు. శుక్రవారం రాజేంద్రనగర్ సిపిఐ కార్యాలయం ఏ.ఆర్. దేవరాజ్ భవన్ లో ఎర్రబోడ శాఖకు సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. మండల కార్యదర్శి కన్యగారి నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పుస్తకాల నర్సింగ్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయం రాజేంద్రనగర్ లోనే ఉండాలని జిహెచ్ఎంసి కమిషనర్ జీవో విడుదల చేశారని తెలిపారు. కమిషనర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు కిస్మత్పూర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే యధావిధిగా రాజేంద్రనగర్ కార్యాలయాన్నే జోనల్ కార్యాలయం గా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కన్యగారి నరసింహారెడ్డి మాట్లాడుతూ... కార్యాలయాల మార్పుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా అధికారులు నిర్ణయాలను తీసుకోవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. జోనల్ కార్యాలయం రాజేంద్రనగర్ లోనే కొనసాగే విధంగా కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జి.సత్యం, రామచందర్, కే. వాణి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మాక్కాన్ సింగ్ అరాచక పాలనకు బుద్ధి చెప్పాలి

**అభయహస్తం హామీలు ఎమైనవని**
**బాకీ కార్డు చూపించి కాంగ్రెసోళ్లను నిలదీయండి**
**బీ.ఆర్.ఎస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం**
**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**వాస్తవం : గోదావరిఖని ఆర్సీ**

రామగుండంలో ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ అరాచక పాలనకు ప్రజలు తమ ఓటు ద్వారా చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్అన్నారు. శుక్రవారం 8వ కాలనీ 14,17, 19, వ డివిజన్లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ టి.బి.జి.కె.ఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి తో కలిసి మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ఎన్నికల్లో పోటీ పడి గెలువలేక దొంగదారుల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేసి పోలీసులతో కేసులు పెడుతామని బెదిరింపులకు చెస్తు విత్ డ్రాలు చేయుంచి గెలిచానని సంబరపడుతున్నడని ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చేప్పేందుకు సిద్దంగా ఉన్నరన్నారు. గత రెండు సంవత్సరాలుగా రామగుండం నియోజకవర్గంలో జరిగింది విధ్వంసం ప్రశ్నీస్తే కేసులు ఎదిరిస్తే బెదిరింపులేనని ఇక్కడ జరిగిందిఏమిలేదన్నారు.రామగుండంలో అభివృద్ధి పేరిట జరుగుతున్నది విధ్వంసం ... రాత్రి పూట దొంగలాగా మైసమ్మ దేవాలయాలు దుకాణాలు కూల్చడం ఇక్కడ నిత్యం జరుగుతుందన్నారు. రామగుండంలో నియంత పాలన పోవాలంటే బీ.ఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ నియంతలగా వ్యవహరిస్తూ ఎన్నికల్లో గెలువలేక బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను పోలీసులతో బెదిరింపులు చేస్తూ విత్డ్రాలు చేయుంచారన్నారు. చిరు వ్యాపారుల దుకణాలును కూల్చి వారిని రోడ్డుపై పడేశాన్నారు. ప్రశ్నీస్తే కేసులు నిలదిస్తే దాడులు చేయడం ఇక్కడ జరుగుతుందన్నారు.అబద్దాలకు మట్టసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హమిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రెవంత్ సర్కార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రత్యేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడం లేదన్నారు. ఎన్నికల సమయంలో దొంగ హామీలు ఇవ్వడం అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్ పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు.వృద్దులు, వితంతువులు, బీడీ కార్మికులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు,ఆడబిడ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ,



నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మోసం చేశారన్నారు.రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడిగెందుకు వస్తే వాళ్లను నిలదీయాలన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీ కి మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులు రవి నాయక్ మేడి వనిత సదానందం దాసరి భాగ్యలక్ష్మి బాలరాజ్ నాయకులు అయులి శ్రీనివాస్ నారాయణదాసు మారుతి కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా

# పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలి

**ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**
**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**వాస్తవం : పెద్దపల్లి ఆర్సీ**

మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.శుక్రవారం పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శాంతినగర్లోని పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఎస్సైలు, సీఐలు,ఏసీపీలు, డీసీపీతో సమావేశమై ఎన్నికల నిర్వహణపై చర్చించి అవసరమైన ఆదేశాలు,సూచనలు జారీ చేశారు.ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమైనవని,ప్రతి ఓటరు ఎలాంటి భయం,ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ యంత్రాంగం పూర్తి స్థాయిలో భద్రతా చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.



ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు శాంతియుత వాతావరణంలో నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ కబ్జా భూమిని

## సేకరించి స్వాధీనం చేసుకోవాలి

**భూ సంరక్షణ కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కి వినతి**



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ భూములు కబ్జాకు గురైన భూములను స్వాధీనం చేసుకోవాలని కోరుతూ శుక్రవారం గ్రామ భూ సంరక్షణ కమిటీ సభ్యులు చందుర్తి తహసిల్దార్ భూపతికి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండల పరిధిలోని కబ్జాకు గురైన ప్రభుత్వ భూములు వెంటనే స్వాధీనం చేసుకోవాలని స్థానిక తహసీల్దారు కి వినతి పత్రం సమర్పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చందుర్తి భూ సంరక్షణ కమిటీ ప్రతినిధులు,చందుర్తి గ్రామ అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు,యువకులు పాల్గొన్నారు.

# అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటుచేయాలి

**సహాయ కార్మిక అధికారి కే.హేమలత**

వాస్తవం : పెద్దపల్లిఆర్ సి

పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం -2013 ప్రకారం అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలని సహాయ కార్మిక అధికారి కే. హేమలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేటు, సంఘటిత అసంఘటిత రంగాలల్లో పని చేస్తున్నటువంటి మహిళలపై పని ప్రదేశాలల్లో లైంగిక వేదింపుల నివారణ కొరకు పది మంది, అంతకు మించి పని చేస్తున్న అన్ని వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, దుకాణ సముదాయాల లో చట్ట ప్రకారం అంతర్గత పిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయా లని,పని ప్రదేశంలో మహిళల పై లైంగిక వేదింపుల నిరోధక చట్టం 2013 ప్రకారం, కమిటీ ఏర్పాటు చేసి అట్టి కమిటీ సభ్యుల పేర్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెబ్ పోర్టల్ http://shebox. tgwdcw.in నందు నమోదు చేయవలెను, లేనియెడల సంబంధిత సంస్థ యాజమాన్యానికి చట్ట ప్రకారం జరిమానా విధించడం జరుగుతుందని సహాయ కార్మిక అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా పౌర సం బంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చేజారీ చేయనైనది.




# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి వినతి

వాస్తవం : చందుర్తి

ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ చందుర్తి మండల విద్యాధికారి ఓరుగంటి వినయ్ కుమార్ కి వినతి పత్రం సమర్పించారు.చందుర్తి మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు మండల విద్యాధికారి ఓరుగంటి వినయ్ కుమార్ ని శుక్రవారం కలిసి మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లోని పలు సమస్యలైన 2024 మేలో జరిగిన ఎన్నికల ఆర్జిత సెలవులను మంజూరి చేయుట, గ్రామపంచాయితి ఎన్నికల్లో రెండవ శనివారం ఆదివారం విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు సిసిఎల్స్ మంజూరి చేయాలని, ఎఫ్ఎల్ఎన్, ఎఫ్ఎల్ఎస్ పూర్తి చేయుటలో ఉపాధ్యాయులకు కలుగుతున్న సమస్యలకు తగు పరిష్కారాలను చూపించాలని మండల



అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోరె కుమార్, గంగాధర రమేష్ లు చర్చించి త్వరగా పరిష్కారం చేయాల్సిందిగా వినతి పత్రం అందించారుఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కటుకూరి ముఖేష్,కోశాధికారి బండ శంకర్,కోరెపు శ్రీనివాస్,సంజీవ్ కుమార్,రాకం రవికుమార్,కాపిల్ల నరేష్,మొలిగె శంకరయ్య,ధర్మపురి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తిరుమలగిరి మున్సిపల్ పోరులో


# ఓటర్లు హస్తం పార్టీకి పట్టం కట్టేనా?

### పక్కలో బల్లెంగా మారిన పాత సొంతపార్టీ నేతలు

వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికలలో దోస్త్ రాజకీయం నడుస్తున్నట్లు బహిరంగ వార్తలు వినిపిస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని జెండాలు మోస్తూ పదిహేను సంవత్సరాలుగా అనేక కష్టనష్టాలను ఎదుర్కొని, బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అక్రమ కేసులను భరించి కోర్టుల చుట్టూ తిరిగిన పాత కాంగ్రెస్ నాయకులకు మొండిచెయ్యి తప్పలేదు. మున్సిపాలిటీ ఎన్నికల్లో అవకాశం కోసం ఆశపడ్డ నిఖారసైనా కాంగ్రెస్ నాయకులకు టికెట్ లు ఇవ్వకపోవడం పాత కాంగ్రెస్ నాయకులకు తీవ్ర నిరాశే మిగిలింది. మరోవైపు అభ్యర్థుల ఎంపికలో సొంతపార్టీ నేతలకు తీవ్ర అసంతృప్తిని మిగిల్చిందన్నది వాస్తవం. ఆర్థికంగా స్థిరత్వం కల్గిన అభ్యర్థులయితే బాగుండు అనే చర్చలో మరి.! కష్టపడ్డ మా పరిస్థితి ఏంది అన్న వాదనల మధ్య టికెట్ల కేటాయింపు జరిగింది. అయితే.! కాంగ్రెస్ పార్టీలోని కొందరు నాయకులు మాత్రం అటు ఇటు అన్నట్లుగా వ్యవహారిస్తున్నారని స్థానికుల్లో బహిరంగ చర్చలు వినిపిస్తున్నాయి. ఎవరి కోసమో ఈ ఆరాటం ఎందుకు అన్నట్లు పాత- కొత్త నాయకుల మధ్యన అభ్యర్థులు ఆగమవుతున్న పరిస్థితి. కొంద







రు నాయకులైతే పార్టీకి వ్యతిరేక స్వరం వినిపిస్తున్నారు. ఏదేమైనా అధికార పార్టీ తప్పిదం ప్రతిపక్ష బిఆర్ఎస్ కు అదునుగా మారిందన్నది వాస్తవం.పరిస్థితి ఇలానే కొనసాగితే మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి భంగపాటు తప్పదంటున్నారు విశ్లేషకులు.

## తాటి చెట్టుపైనే పానమిడిసిన గౌడన్న

వాసవం : తంగళ్ళపల్లి



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో విషాదం.కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కి చెట్టుపైనే మృతి చెందిన సాయిలి కిషన్ అనే గీత కార్మికుడు.మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

### హేతుబద్ధీకరణ పేరుతో

# పాఠశాలల మూసివేత సరికాదు

బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్



వాస్తవం : సిరిసిల్ల

హేతుబద్ధీకరణతో పాఠశాలలను మూసివేత సరికాదని బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ అన్నారు.సిరిసిల్లలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ... హేతుబద్ధీకరణ పేరుతో పాఠశాలల మూసివేత సరికాదని, తెలంగాణ రాష్ట్రంలో 20 నుండి 60 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలు అధికముగా ఉన్నందున 40 మంది విద్యార్థులు ఉన్నట్లయితే ఇద్దరు ఉపాధ్యాయులను 60 మంది విద్యార్థులు ఉన్నట్లయితే ముగ్గురు ఉపాధ్యాయులను కేటాయించే విధముగా హేతుబద్ధీకరణ జీవో నెంబర్ 25ను సవరించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అందరికీ అందుబాటులో ఉండాల్సిన విద్యను అందని ద్రాక్షగా మారుస్తుందని అన్నారు.ప్రతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుని పోస్టును తరగతి వారీగా ఉపాధ్యాయుడిని నియామకం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ సమావేశంలో బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వికృతి లక్ష్మీనారాయణ,రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం,జిల్లా అధ్యక్షులు పులి రాఒగోపాల్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల సుధాకర్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాటికొండ కృష్ణ హరి,వనపర్తి మల్లేశం,రాజు,శ్రీనివాస్,పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గుజ్జుల

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

పెద్దపల్లి మున్సిపాలిటీ లోని 9వ వార్డ్ అభ్యర్థి బొల్లం అనిల్ 10 వ వార్డ్ అభ్యర్థి ఇరుగురాల శ్యామల అభ్యర్థులతో ఎన్నికల ప్రచారంలో భాగంగా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.పెద్దపల్లి భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే జాతీయ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల రామకృష్ణ రెడ్డి ముఖ్య అతిధిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.బీజేపీకి ఓటు వేసి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థిని గెలిపించాలని కోరారు.గ్రామాల్లో, పట్టణాలలో రోడ్లు, రేషన్ బియ్యం, ముద్ర లోన్లు కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. అన్ని వర్గాలకు న్యాయం చేసేలా నరేంద్ర మోదీ ప్రభుత్వం నిధులుఇస్తుంది.గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందితేనే..వికసిత్ భారత్ లక్ష్యంతో సాకారం అవుతుంది.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీని ఆదరించారు వెంటనే పంచాయతీ లకు రూ. 259 కొట్లు విడుదల అయ్యాయి అనేక మాయ మాటలు, హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.హామీలు అమలు చేయకపోయినా మళ్ళీ కాంగ్రెస్ కి ఓటు వేస్తే..ప్రజలు మావైపు ఉన్నారని ఇచ్చిన హామీలు కూడా విస్మరిస్తారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన నిధులతో ఇంద్రమ్మ ఇండ్లు నిర్మించి కాంగ్రెస్ కార్యకర్తలకుమాత్రం ఇచ్చే ప్రయత్నం ఇందరమ్మ కమిటీల ద్వారా చేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం మహిళలకు రుణాలు.ముద్ర యోజన ద్వారా చిరు వ్యాపారులకు రుణాలు అందిస్తుంది మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించండి.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలవాలంటే.. మున్సిపల్ ఎన్నికలు పునాది కావాలి.అంత్యోదయ సిద్ధాంతంతో చివరి పేదవారికి సంక్షేమం అందించాలని ప్రధాని మోదీ పని చేస్తున్నారు.పెద్దపల్లి మున్సిపాలిటీ 9వ వార్డ్ 10వ వార్డ్ ప్రజలను ఒక్కటే కోరుతున్నాను ఈ నెల 11 న జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి 9వ వార్డ్ 10 వ వార్డ్ అభ్యర్థులను




గెలిపించాలి అనిపెద్దపల్లి అభివృద్ధి జరగాలి అంటే ప్రతి ఒక్క ఓటరు బీజేపీ కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలి అని తెలియచేశారు . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం జంగా చేక్రదర్ రెడ్డి భూషణవేన శ్రీనివాస్ గౌడ్ దిలీప్ స్వతంత్ర కుమార్ బండ కరుణాకర్ నూనెటి వెంకటేష్ తదితర బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే పట్టణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి



రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని తాండూర్, వికారాబాద్, చేవెళ్ల మున్సిపాలిటీల్లో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.....బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల రూపురేఖలను మార్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని వివరించారు. పట్టణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతో ప్రణాళికాబద్ధంగా అడుగు ముందుకేస్తోందన్నారు. ఓవైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూనే...మరోవైపు అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చుతామని,ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు.రైతులు,మహిళలు,యువత.ఇలా అన్ని వర్గాల సంక్షేమం,సాధికారతను మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తున్నామన్నారు.ఇప్పటికే 70వేలకు పైగా ప్రభుత్వోద్యోగాలను భర్తీ చేశామన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్ మెంట్ ఆర్డర్లు ఇచ్చి 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యం చేశామన్నారు.నేటి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా తెలంగాణ యువతను తీర్చిదిద్దే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందన్నారు. స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి వారిని అత్యుత్తమ మానవ వనరులుగా తీర్చి దిద్దుతున్నామన్నారు. అన్ని రంగాల్లోనూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తెలంగాణను తీర్చి దిద్దుతుంటే... కొందరు ఓర్వలేక తమ స్వార్థ రాజకీయాల కోసం,ఈ ఎన్నికల్లో తమ ఉనికిని కాపాడుకునేందుకే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని,రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పోరేషన్లు, మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.అంతకు ముందు పరిగిలో శనివారం నిర్వహించనున్న 'ప్రజా పాలన ప్రగతి బాట'బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్ రెడ్డి,బి.మనోహర్ రెడ్డి,డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి, ధారాసింగ్,ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుత,నిష్పక్షపాత ఎన్నికల కోసం

# సిరిసిల్ల పట్టణ కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్

అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలి

ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి

ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

వాస్తవం : సిరిసిల్ల





మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు శుక్రవారం సిరిసిల్ల పట్టణ కేంద్రంలో జిల్లా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ......ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుతగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పక పాటించాలని,ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవనిహెచ్చరించారు.సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన,గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా అక్రమ మద్యం, డబ్బు, ఇతర వస్తువులు రవాణా చేస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు.ఈ ఫ్లాగ్ మార్చ్‌లో సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి,సిఐ లు కృష్ణ, శ్రీనివాస్,ఆర్ ఐ సురేష్,ఎస్ఐలుశ్రీకాంత్,ఉపేంద్రచారి, రాజు,దిలీప్, రాహుల్ రెడ్డి, లక్ష్మణ్, వీనిత రెడ్డి, జునైద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎస్ఎస్‌టి చెక్ పోస్ట్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

వాస్తవం : సిరిసిల్ల




మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రగుడు వద్ద ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే శుక్రవారం రోజున తనిఖీ చేసి వాహన తనిఖీల రిజిస్టర్లు పరిశీలించరు.చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలను నమోదు చేయాలన్నారు. పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు,మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు.ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

# పెట్రోల్ బంక్‌లో బెదిరింపు ఘటన

## ఇద్దరు అరెస్ట్



వాస్తవం : కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్‌లో తేదీ 03.02.2026 రోజున అర్ధరాత్రి సుమారు ఒంటి గంట సమయంలో స్కూటీపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు పెట్రోల్ పోయించుకుని డబ్బులు ఇవ్వకుండా ఉద్యోగిని బెదిరించి కలెక్షన్ డబ్బులు తీసుకుని పారిపోయిన ఘటన చోటుచేసుకుంది.పెట్రోల్‌కు డబ్బులు చెల్లించాలని బంక్‌లో పనిచేస్తున్న ఉద్యోగి అడగగా తమ వద్ద దాచుకున్న కత్తిని బయటకు తీసి ఉద్యోగిని బెదిరించి, అతని జేబులో ఉన్న కలెక్షన్ డబ్బులు తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనపై బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా కాటారం గ్రామానికి చెందిన మెట్టు రంజిత్ తండ్రి పేరు పురుషోత్తం,సలేంద్ర రాజు (దేవరాజు) తండ్రి పేరు బాపు అనే ఇద్దరిని అదుపులోకి తీసుకొని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## మునిసిపల్ ఎన్నికలలో భాగంగా

## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి





వాస్తవం : మోత్కూర్

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు సందర్భంగా ఏ చిన్న నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో పిఓ, ఏపీవో శిక్షణా తరగతుల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల విధుల నిర్వహణను ఉద్దేశించి మాట్లాడుతూ...మున్సిపల్ ఎన్నికలలో ప్రిసైడింగ్ , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర చాలా కీలకమైనదన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు సజావుగా జరిగేలా చూసుకోవడంలో ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత ఉందన్నారు . పోలింగ్ సామగ్రిని ప్రతి ఒక్కటి క్షుణ్ణంగా పరిశీలించి బాలెట్ పేపర్స్, పోలింగ్ బాక్సులు ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా పోలింగ్ బాక్స్ ఓపెన్ చేయడం,సీల్ వేయడం చాలా ముఖ్యమైన అంశం కాబట్టి జాగ్రత్తగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.ఎన్నికల ప్రక్రియ మొత్తం నిష్పక్షకంగా ఉండాలని తెలిపారు.శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ,తహసిల్దార్,ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ ప్రధాన రహదారికి మహర్దశ

## ఉప్పల్ ఎమ్మెల్యే,కార్పొరేటర్ గీత ప్రవీణ్

వాస్తవం : ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లో రూ,ఏడు కోట్ల తొమ్మిది లక్షలతో అభివృద్ధి పనులు చిల్కానగర్ డివిజన్‌లో చిల్కానగర్ ప్రధాన రహదారి చౌరస్తా నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు సుమారు రూ,6 కోట్ల నిధులతో 1000 యం యం డయాపైప్ లైన్ తో నూతన ట్రంక్ లైన్ ఏర్పాటుకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ హనుమాన్ టెంపుల్ నుండి మరల మైసమ్మ టెంపుల్ మీదుగా నాగదేవత ఆలయం నుండి చిల్కానగర్ పెద్ద మస్జిద్ వరకు సిసి రోడ్ల నిర్మాణం కొరకు 54 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న పనులకు,చిల్కానగర్ లో నీ మల్లికార్జున్ నగర్ కాలనీలో రూ,54 లక్షల వ్యయంతో వివిధ గల్లీలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ,చిల్కానగర్ డివిజన్‌లో గత ఐదు సంవత్సరాలలో 115 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని,నియోజకవర్గంలోనే అత్యధికంగా చిల్కానగర్ డివిజన్ కి నిధులు తేవడం జరిగిందని,కార్పొరేటర్ గీతా ప్రవీణ్ అనునిత్యం ప్రజలతో మమేకమై డివిజన్ లో సమస్యలను ఒక ప్రణాళిక బద్ధంగా చేసుకుంటూ ముందుకు సాగినారని అభినందించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ, డివిజన్ లోని అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధుల సేకరణలో సహకరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుకుంటూ ముందుకు సాగా మని ఐదు సంవత్సరాలలో చిల్కానగర్ డివిజన్ కి సుమారు రూ,115 కోట్ల తో అభివృద్ధి చేశామని ఇంకా చేయవలసిన పనులు ఉన్నాయని అవి కూడా పూర్తి చేస్తామని అన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చిల్కానగర్ డివిజన్ కుటుంబ సభ్యులందరూ వివిధ కాలనీ ల బస్తీల అధ్యక్ష,కార్యదర్శులు, మహిళలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






రాజకీయాలు కాదు

# ప్రజా శ్రేయస్సు నా లక్ష్యం

## కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్



వాస్తవం : ఉప్పల్

నాచారం రైతు బజార్‌లోని బోర్ కొద్ది రోజుల క్రితం పాడవడం నీళ్లు లేక మార్కెట్ వాసులు కూరగాయల వ్యాపారస్తులు,బస్తీ దవఖాన కు వచ్చే వారు డాక్టర్లు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నామని కార్పొరేటర్ దృష్టికి రావడం.హైదరాబాద్ మొత్తంలో ఎక్కడ కూడా బోర్వెల్ రిపేర్లు చేయడం కానీ మెయింటైన్ చేయడం కానీ జిహెచ్ఎంసి చేయడం లేదు.అందువల్ల కార్పొరేటర్ సొంత ఖర్చులతో చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ విషయమై మార్కెట్లోని వ్యాపారస్తులు అందరూ శుక్రవారం కార్పొరేటర్ కు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్,కిట్టు మూర్తి,దయానంద్, కిషోర్,రమేష్,వేణు తరుణ్,నిర్మల, రాము,రాజు,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి

# కూరేళ్ల సువర్ణ నరసింహ



వాస్తవం : మోత్కూర్

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మోత్కూర్ మున్సిపాలిటీ 12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కూరెళ్ళ సువర్ణ నరసింహ, కుర్చీ గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా. గడపగడప తిరుగుతూ మహిళలకు బొట్టు పెడుతూ. ఓటు వేసి ఆశీర్వదించాలని, ఓటర్లను అభ్యర్థించారు.

ప్రసన్నఆంజనేయస్వామి

# నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



వాస్తవం : మాడుగుల

మాడుగుల మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం కమిటీ సర్పంచ్ కోరుకోరు తిరుపతయ్య మాజీ చైర్మన్ కుకుడాల రాములు సమక్షంలో నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులుగా కుకుడాల రాములు చైర్మన్ గా రమణంపల్లి కృష్ణయ్య వైస్ చైర్మన్ గా జెల్ల లాలయ్య గౌడ్ జనరల్ సెక్రటరీగా గోరటి నర్సింహులు.జాయింట్ సెక్రటరీగా కేశమోని వెంకటయ్య గౌడ్ కోశాధికారి(ట్రెజరీ)గా జెల్ల యాదయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో నూతన ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్, మాజీ వార్డు సభ్యులు, మాజీ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 11వ డివిజన్‌లో సింహం హవా

**అభ్యర్థికి ఆర్థిక సహాయం చేసి నూతన ఒరవడికి శ్రీకారం**

**వాస్తవం : గోదావరిఖని టౌన్**



ఎలక్షన్ అంటేనే ఓటుకు ఎంత అనే సంస్కృతికి వ్యతిరేకంగా రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ ప్రజలు సింహం గుర్తు అభ్యర్థి అయిన కారెంగుల రమ్యకి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే అభ్యర్థి కారెంగుల రమ్యకి ఆర్థిక సహాయం చేశామన్నారు. అలాగే డివిజన్ ప్రజలు అందరు స్వచ్ఛందంగా తరలి వచ్చి మద్దతూ ప్రకటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అభ్యర్థి రమ్య మాట్లాడుతూ, నాపై నమ్మకంతో ఆర్థిక సహాయం చేసిన ప్రజలకు పేరు పేరు నా ధన్యవాదాలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, డివిజన్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్దమనుషులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని, రమ్యను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం అని ప్రతిజ్ఞ చేశారు.

# మేకల-గొర్రెల అంగడిని వినియోగించుకోండి



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామం బైపాస్ రోడ్డులో ప్రతి శుక్రవారం మేకల-గొర్రెల అంగడి శుక్రవారం రోజు ప్రారంభించారు. ఈ అంగడి ద్వారా శుభకార్యాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే సులభంగా మేకలు, గొర్రెలు లభించే సౌకర్యం కలుగుతోంది. ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి మండలాలు మరియు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బొప్పాపూర్ సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి, శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి, రాచర్ల గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ వ్యాపారస్తులకు కృతజ్ఞతలు తెలుపుతూ అంగడిని ప్రారంభించారు.

# మొబైల్ రికవరీలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు జాతీయ కీర్తి

**సాంకేతికతతో గుర్తింపు**

**సేవతో పరిష్కారం**

**78 శాతం మొబైల్ రికవరీ రేటుతో దక్షిణాది రాష్ట్రాలలో మొదటి స్థానం**

**జిల్లా పోలీసుల పనితీరును ప్రశంసించిన రాష్ట్ర డీజీపీ**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు పోగొట్టిన మొబైల్ ఫోన్ రికవరీలో దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించి విశిష్ట ఘనతను తమ ఖాతాలో వేసుకున్నారు. సిఇఐఆర్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగిస్తూ 78 శాతం మొబైల్ రికవరీ రేటు సాధించారు. జిల్లాలో వివిధ సందర్భాల్లో పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లపై వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ ట్రాకింగ్ విధానాలు, సిఇఐఆర్ అప్లికేషన్‌ను సమర్థంగా ఉపయోగించడం ద్వారా ఇప్పటివరకు మొత్తం 2,286 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేస్తూ 78 శాతం రికవరీ రేటు సాధించడం విశేషం. ఈ అద్భుతమైన పనితీరుతో దక్షిణాది రాష్ట్రాలన్నింటిలో రాజన్న సిరిసిల్ల జిల్లా మొదటి స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి జిల్లా పోలీస్ అధికారులను అభినందిస్తూ ప్రశంసలు కురిపించి, హర్షం వ్యక్తం చేశారు. మొబైల్ రికవరీలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ శాఖ న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో సౌత్ ఇండియా లెవెల్‌లో మొదటి స్థానం జిల్లా పోలీసులకు దక్కడం గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ నెల 12న కేరళలోని ఎర్నాకులంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి సదస్సుకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే హాజరై, సిఇఐఆర్ ద్వారా మొబైల్ ఫోన్ రికవరీలో అనుసరించిన ఉత్తమ విధానాలు, కార్యాచరణ వ్యూహాలు, విజయవంతమైన అనుభవాలను కాన్ఫరెన్స్‌లో వివరించి అవార్డును స్వీకరించనున్నారు. రాజన్నసిరిసిల్ల పోలీస్ కార్యాలయంలో పోగొట్టిన మొబైల్ ఫోన్ లను బాధితులకు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ





....మొబైల్ ఫోన్ రికవరీలో ఆల్ ఇండియా స్థాయిలో గుర్తింపు రావడం, దక్షిణాది రాష్ట్రాలలో మొదటి స్థానం సాధించడం తెలంగాణ పోలీసుల పనితీరు, నిబద్ధతకు నిదర్శనం అని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ రికవరీలో విశేష ప్రతిభ కనబర్చిన ఐటీ కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, కానిస్టేబుల్ తిరుమలేష్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# స్వేచ్ఛగా ఓటింగ్‌లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

**జిల్లా ఇంచార్జి కలెక్టర్**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, జిల్లాఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి హాజరై మాట్లాడా రు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు ముందురోజు, పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాన్ని నిశితంగా పరిశీలించాలని, ఎన్నికలు జరిగిన తీరును పర్యవేక్షించి, అట్టి నివేదికను ఎన్నికల సాధారణ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఈసమావేశంలో నోడల్ అధికారి మల్లిఖార్జున రావు, ట్రైనర్ మహేందర్ రెడ్డి, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు

# రాత బాగలేని 'గీత'

**కాచుకూర్చున్న మృత్యువు**

**అందరికీ సంతోషం**

**వాళ్లకు మాత్రం విషాదం**

**వాస్తవం : వరంగల్ ప్రతినిధి**

"నా రాత గిట్లున్నది.. దేవుడు మాకు రాత మంచిగా రాయలేదు సారు..అంతా మంచిగుంటే గిట్లెట్ల ఉంటది సెప్పు.. ఆయన పొద్దంతా పోయి ఇంత కల్లు తీసుకొచ్చి అమ్మితే ఇంతమందిమి బతకాలే.. మా కష్టం ఎవ్వలకు తెలుస్తది..? యాదగిరి మామ కల్లు బాగపొస్తడంటే బాగ పోస్తాడని ఎక్కడెక్కడోల్లో అచ్చి తాగిపోతరు. అట్లాంటాయన ఆస్పత్రుల్లపడే అయ్యో..!' యాదగిరి మావకు ఏమైంది..' అని బాధపడి పోతాండ్లు.. ఉన్నొక్క కొడుకు సదువుకోబట్టే. గిట్లయితే ఇల్లెట్ల గడవాలే" అని లచ్చవ్వ కన్నీటిపర్యంతమైంది. అవును ఆ తల్లి పడే బాధలు అనుభవించే వారికే అర్థమవుద్ది. ఇలా ఒక్కరు కాదు ఇద్దరు కాదు ఎన్నో కుటుంబాల్లో విషాదం అలుముని ఉంటుంది. మనం సంతోషాన్ని అనుభవిస్తే వాళ్ల కుటుంబాల్లో తీరని శోకం నిండి ఉంటుంది. ఇలా అనేక గీత కార్మికుల కుటుంబాలు రోడ్డునపడ్డ సందర్భాలు కూడా ఉన్నట్లు ప్రచారంలో ఉంది. కాచుకూర్చున్న మృత్యువును సైతం లెక్క చేయకుండా కులం, మతం చూడని గౌడన్నలు వరుసలు కలుపుకుని గీత వృత్తిని సాగిస్తున్నారు. చాలా రోజుల తర్వాత అల్లుడొచ్చిండు. మాంచి కల్లు పొడుసుకొస్తా' అంటూ సంతోషంగా తాడిచెట్టు దగ్గరికి వెళ్తాడు. అది ఎంత పెద్దదయినా సునాయాసంగా పైకెక్కి అదే ఆనందంలో కల్లులొట్టి కిందకు తీసుకొస్తాడు. ఈ నేపథ్యంలో అనేక తాడిచెట్లు ఎక్కివస్తాడు. అది వాళ్ల దినచర్యగా అనాదిగా వస్తోంది. ఇంట్లో నుంచి వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికొస్తాడనే నమ్మకం లేని పరిస్థితుల్లో దిన దిన గండంగా గౌడ కులస్తుల పోరాటం కొనసాగుతూ వస్తోంది. కల్లు గీసే ముందు నడుముకు కట్టుకునే "మోకు" జారితే అదృష్టంపై ఆధారపడి ఉంటుంది. ఆయా సంఘటన లలో ఎందరి ప్రాణాలు గాల్లో కలిసిపోతే కొందరు వికలాంగులుగా మారారు. మరి కొందరు లేవలేని స్థితిలో.. నేటికీ మంచం పట్టిన బాధితులు ఉన్నట్లు తెలుస్తోంది.

గతంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన గీతా కార్మికులకు రూ. 5 లక్షలు నష్ట పరిహారం అందేది. ఇప్పుడు ఆ అవకాశం లేకుండా పోయింది.



**మూలనపడ్డ కార్పొరేషన్**

గీత కార్మికుల సంక్షే మం కోసం ఏర్పాటు చేసిన కార్పొ రేషన్ మూలకు పడిందని కార్మిక సంఘాలు ఆరోపించాయి. సుమారు ఇరవై ఏళ్ళు అవుతున్నా నేటికీ అతీగతి లేదన్నారు. చాలా వరకు కుల వృత్తులకు ప్రాధాన్యత లేకుండా పోయిందని, దీనితో అనేక కుటుంబాలు అర్థాకలితో రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# మున్సిపాలిటీల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

## పట్టణ పాలనలో కొత్త దిశ

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## పాయల జలంధర్ రావ్

**వాస్తవం : హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పట్టణ పాలనలో గణనీయమైన మార్పు కనిపిస్తోందని యూత్ కాంగ్రెస్ మీడియా వింగ్ మాజీ ఛైర్మెన్ పాయల జలంధర్ రావ్ అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే లక్ష్యంతో సంక్షేమం అభివృద్ధి రెండింటినీ సమన్వయంగా అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు.గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా వెనుకబడిన మున్సిపాలిటీలు, పట్టణ ప్రాంతాలు ప్రస్తుతం అభివృద్ధి పథంలోకి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం ద్వారా పాలనలో పారదర్శకత, ప్రజల్లో విశ్వాసాన్ని నెలకొల్పిందని పాయల జలంధర్ రావ్ తెలిపారు. ఎన్నికల హామీలు మాటలకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పుగా మారుతున్నాయని అన్నారు.

**మహాలక్ష్మి పథకం:** పట్టణ మహిళలకు స్వావలంబన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న మహిళలు, విద్యార్థినులు, చిన్న వ్యాపారులు పెద్దగా లాభపడుతున్నారని తెలిపారు. రవాణా ఖర్చు తగ్గడం వల్ల ఉద్యోగ అవకాశాలు, విద్యా అవకాశాలు మరింత విస్తరించాయని చెప్పారు.

**రూ.500 గ్యాస్ సిలిండర్, కుటుంబాలపై భారం తగ్గింపు**

రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద ఊరటగా మారిందని అన్నారు. పెరుగుతున్న ధరల మధ్య వంట గ్యాస్‌పై వచ్చే ఖర్చు తగ్గడం వల్ల కుటుంబ ఆర్థిక స్థితి స్థిరపడుతోందని పేర్కొన్నారు.

**గృహ జ్యోతి, పట్టణ ప్రజలకు విద్యుత్ ఉపశమనం**

గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం వల్ల పట్టణ ప్రాంతాల్లో నివసించే పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు నెలవారీ ఖర్చులు తగ్గాయని తెలిపారు. విద్యుత్ బిల్లుల భారం తగ్గడంతో ఇతర అవసరాలపై ఖర్చు చేయగలిగే పరిస్థితి ఏర్పడిందన్నారు.

**రైతు భరోసా, పట్టణాల చుట్టుపక్కల రైతులకు భరోసా**

రైతు భరోసా పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందడంతో పట్టణాల చుట్టుపక్కల వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వం లభిస్తోందని పాయల జలంధర్ రావ్ చెప్పారు. పట్టణ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరస్పరం బలపడేలా ఈ పథకం దోహదపడుతోందన్నారు.

**ఇందిరమ్మ ఇళ్లు, పేదల ఇంటి కలకు నెరవేర్పు**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు స్వంత ఇల్లు అనే కల ఇప్పుడు వాస్తవంగా మారుతోందని తెలిపారు. పట్టణ పేదలకు గౌరవప్రదమైన జీవన పరిస్థితులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

**మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల విప్లవాత్మక మార్పులు...**

ప్రస్తుతం మున్సిపాలిటీల్లో తాగు నీటి సమస్యల పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థల ఆధునీకరణ, సీసీ రోడ్ల నిర్మాణం, ఎల్ఈడీ వీధిదీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి, పేద బస్తీల సమగ్రాభివృద్ధి వంటి పనులు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. పట్టణాభివృద్ధి అంటే కేవలం భవనాలు, రోడ్ల నిర్మాణమే కాకుండా ప్రజలకు మెరుగైన జీవన వాతావరణాన్ని కల్పించడమే అసలైన అభివృద్ధి అని ఆయన అన్నారు.

**గడపకు పట్టణ పాలన**

కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణ పాలనను కార్యాలయాలకే పరిమితం చేయకుండా ప్రజల గడపకు తీసుకువచ్చిందని పాయల జలంధర్ రావ్ తెలిపారు. సమస్యల పరిష్కారంలో వేగం, బాధ్యతాయుత పాలన, ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయం వల్ల స్థానిక సమస్యలు తక్షణమే పరిష్కారమవుతున్నాయని అన్నారు.

**రాజకీయ ప్రయోజనాలకు కాదు...**

ప్రజల అవసరాలకే ప్రాధాన్యం గతంలో మున్సిపాలిటీలను రాజకీయ లాభాల కోసం మాత్రమే వినియోగించిన పాలకులకు భిన్నంగా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలనే కేంద్రంగా చేసుకుని విధాన నిర్ణయాలు తీసుకుంటోందని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ స్థానిక సంస్థలకు బలం చేకూర్చే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు.

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం ఖాయం**

ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగానే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 90 శాతం మున్సిపాలిటీలను కైవసం చేసుకోవడం ఖాయమని పాయల జలంధర్ రావ్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం బలంగా నెలకొనిందని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో పట్టణాభివృద్ధికి కొత్త దిశ చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మరో చరిత్రను సృష్టించబోతోందని ఆయన తెలిపారు.



# వైభవ్ శతక విధ్వంసం..

**నాలుగొందలు కొట్టిన టీమిండియా**

అండర్-19 వరల్డ్‌కప్ ఫైనల్లో భారత ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(175) శతక్కొట్టుడు కొట్టాడు. దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీకి పంపి ఇంగ్లండ్ బౌలర్లకు వెన్నులో వణుకు పుట్టిస్తూ.. మెరుపు సెంచరీతో భారీ స్కోర్‌కు బలమైన పునాది వేశాడు. కెప్టెన్ ఆయుష్ మాత్రే(53), ఆఖర్లో అభిగ్యాన్ కుందు (40) సైతం దంచేశారు. ఆఖర్లో కనిష్క్ చౌహన్(37 నాటౌట్) మెరుపులతో టీమిండియా నాలుగొందలు కొట్టింది. అజేయంగా ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత జట్టుకు అంతిమ పోరులోనూ బ్యాటర్లు కొండంత స్కోర్ అందించారు. ఇంగ్లండ్ బౌలర్లను ఊచకోత కోస్తూ వైభవ్ సూర్యవంశీ(175) విధ్వంసం సృష్టించాడు. 20 పరుగులకే ఆరోన్ జార్జ్(9) ఔటైనా.. వైభవ్ ఆకాశమే హద్దుగా ఆడుతూ కెప్టెన్ ఆయుష్ మాత్రే(53)తో కలిసి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. బంతి గమ్యం బౌండరీయే అన్నట్టుగా చెలరేగి స్కోర్ బోర్డును ఉరికించిన అతడు 55 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. శతకం తర్వాత కూడా జోరు తగ్గించని వైభవ్ జట్టు స్కోర్ 251వద్ద వెనుదిరిగాడు. వైభవ్ అనంతరం విహాన్ మల్హోత్రా (30), వేదాంత్ త్రివేది(32)లో అర్ధ శతక భాగస్వామ్యం నెలకొల్పారు. వీరిద్దరిని జేమ్స్ మింటో వెనక్కి పంపడంతో ఇంగ్లండ్ ఊపిరిపీల్చుకుంది. కుందు, కనిష్క్ మెరవగా..వైభవ్ ఉన్నంత సేపు రాకెట్‌లా పరుగెత్తిన భారత స్కోర్‌బోర్డు.. విహాన్, వేదాంత్‌లు వెనుదిరిగాక నెమ్మదించింది. అయితే.. కాస్త కుదురుకున్నాక గేర్ మార్చిన అభిగ్యాన్ కుందు(40) మన్నీ ఓవర్లో 4, 6, 4, 4తో స్కోర్ 350 దాటించాడు. ఆ తర్వాత పుంజుకున్న ప్రత్యర్థి బౌలర్లు అంబ్రిష్(18)ను బౌల్డ్ చేయగా.. ఖిలాన్ పటేల్(3)ను సెబాస్టియన్ బోల్తా కొట్టిం చాడు. అనంతరం కనిష్క్ చౌహన్(27 నాటౌట్), హెనిల్ పటేల్(5), జతగా ఇన్నిం గ్స్ ఆఖరి ఓవర్లో రెండు ఫోర్లతో టీమిం డియా 400ల మార్క్ చేరింది. టాపార్డర్, మిడిలార్డర్ రాణించగా ప్రత్యర్థికి 412 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిర్దేశించింది మాత్రే సేన.





## ఆరోసారి ఛాంపియన్‌గా

# టీమిండియా



పురుషుల అండర్-19 వన్డే వరల్డ్‌కప్‌లో భారత కుర్రాళ్లు టైటిల్ పట్టేశారు. తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన భారత జట్టుకు ఆరో టైటిల్ కట్టబెట్టారు. ఇంగ్లండ్‌తో ఫైనల్లో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(175) విధ్వంసక శతకంతో విరుచుకుపడగా.. బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. అంబ్రిష్(3-56) విజృంభించగా100 పరుగుల తేడాతో ప్రత్యర్థిని మట్టికరిపించింది. 174కే ఏడు వికెట్లు పడినా.. టెయిలెండర్ ఫాల్క్‌నర్(115) వీరోచిత సెంచరీ బాదినా సరిపోలేదు. కనిష్క్ ఓవర్లో ఖిలాన్ పటేల్ డైవింగ్ క్యాచ్ అందుకోగా ఆరోసారి అండర్-19 ఛాంపియన్‌గా నిలిచింది టీమిండియా.ఇటీవల రైజింగ్ స్టార్స్ ఎమర్జింగ్ ఆసియా కప్, ఆసియా కప్‌లో తేలిపోయిన భారత జట్టు ఏనుగు కుంభస్థలాన్ని కొట్టింది. అజేయంగా అండర్ -19 ప్రపంచకప్ ఫైనల్‌కు దూసుకెళ్లిన టీమిండియా అదిరే ఆటతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసి టైటిల్‌ను ఒడిసిపట్టింది.

# విశ్వ విజేతగా భారత్

○ వైభవ్ సూర్యవంశీ శతక విధ్వంసం

## అండర్-19 ప్రపంచకప్ భారత్ కైవసం

## ఫైనల్లో ఇంగ్లండ్‌పై అద్భుత విజయం





**అండర్-19 ప్రపంచకప్‌లో భారత్ టైటిల్ విజేతగా నిలిచింది. టైటిల్ ఫేవరేట్ హోదాకు తగ్గట్లు మెగాటోర్నీలో అపజయమెరుగని యువ భారత్ ఆరోసారి వరల్డ్‌కప్‌ను తమ సొంతం చేసుకుంది. శనివారం పరుగుల వరద పారిన ఫైనల్ పోరులో ఇంగ్లండ్‌పై టీమ్‌ఇండియా 100 పరుగుల తేడాతో చరిత్రాత్మక విజయాన్ని అందుకుంది. మెగాటోర్నీలో ఎదురైన ప్రత్యర్థినల్లా చిత్తుచేస్తూ ముందుకు సాగిన ఆయూశ్ మాత్రె సారథ్యంలోని యువ భారత్..విజయదుందుభి మోగించింది. తొలుత ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(80 బంతుల్లో 175, 15ఫోర్లు, 15సిక్స్‌లు) ధనాధన్ సెంచరీకి తోడు కెప్టెన్ ఆయూశ్ మాత్రె(53), అభిజ్ఞాన్ కుందు(40) రాణించడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 411/9 స్కోరు చేసింది. హైదరాబాదీ బ్యాటర్ ఆరోన్ జార్జ్ (9)నిరాశపరిచినా..సూర్యవంశీ తన సహజసిద్ధమైన శైలిలో బౌండరీలతో విరుచుకుపడ్డాడు.**

**హరారే:** అండర్-19 ప్రపంచకప్‌లో భారత్ టైటిల్ విజేతగా నిలిచింది. టైటిల్ ఫేవరేట్ హోదాకు తగ్గట్లు మెగాటోర్నీలో అపజయమెరుగని యువ భారత్ ఆరోసారి వరల్డ్‌కప్‌ను తమ సొంతం చేసుకుంది. శనివారం పరుగుల వరద పారిన ఫైనల్ పోరులో ఇంగ్లండ్‌పై టీమ్‌ఇండియా 100 పరుగుల తేడాతో చరిత్రాత్మక విజయాన్ని అందుకుంది. మెగాటోర్నీలో ఎదురైన ప్రత్యర్థినల్లా చిత్తుచేస్తూ ముందుకు సాగిన ఆయూశ్ మాత్రె సారథ్యంలోని యువ భారత్.. విజయ దుందుభి మోగించింది. తొలుత ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(80 బంతుల్లో 175, 15ఫోర్లు, 15 సిక్స్‌లు) ధనాధన్ సెంచరీకి తోడు కెప్టెన్ ఆయూశ్ మాత్రె(53), అభిజ్ఞాన్ కుందు(40) రాణించడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 411/9 స్కోరు చేసింది. హైదరాబాదీ బ్యాటర్ ఆరోన్ జార్జ్ (9)నిరాశపరిచినా..సూర్యవంశీ తన సహజసిద్ధమైన శైలిలో బౌండరీలతో విరుచుకుపడ్డాడు. 55 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్న ఈ బీహారీ బుడతడు ఒకానొక దశలో డబుల్ సెంచరీపై కన్నేశాడు. సూర్యవంశీ బాదుడుకు టీమ్‌ఇండియా 500 మార్క్ అందుకుంటుదనుకున్న అభిమానులకు అతని నిష్క్రమణతో నిరాశే ఎదురైంది. జేమ్స్ మింటో(3/63), అలెక్స్ గ్రీన్(2/49) ఆకట్టుకున్నారు. లక్ష్యఛేదనలో ఇంగ్లండ్ 40.2 ఓవర్లలో 311 పరుగులకు ఆలౌటైంది. కాలెబ్ ఫాల్క్‌నర్(115) సెంచరీతో ఒంటరిపోరాటం చేసినా లాభం లేకపోగా, బెన్ డాకిన్స్(66) రాణించాడు. అంబరీశ్(3/56) మూడు వికెట్లు తీయగా, దీపేశ్ (2/64), కనిశ్క్(2/63) రెండేసి వికెట్లు దక్కించుకున్నారు. అద్భుత ప్రదర్శనతో భారత ప్రపంచకప్ విజయంలో కీలకంగా వ్యవహరించిన వైభవ్ సూర్యవంశీకి 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'తో పాటు సిరీస్ దక్కింది.

**వైభవ్ ధనాధన్:**

టీమ్‌ఇండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మరోమారు తన సత్తా ఏంటో ప్రపంచ వేదికపై చూపెట్టాడు. టోర్నీ ఏదైనా ఆకాశమే హద్దుగా చెలరేగడం నైజంగా మార్చుకున్న సూర్యవంశీ..అండర్-19 వరల్డ్‌కప్ ఫైనల్లోనూ అదే చేసి చూపెట్టాడు. ఇంగ్లండ్‌తో ఫైనల్లో 20 పరుగులకే సహచర ఓపెనర్ ఆరోన్ ఔటైన వేళ తాను ఉన్నా నంటూ సూర్యవంశీ చెలరేగిన తీరు నభూతో నభవిష్యత్. ఇంగ్లండ్ బౌలర్లను ఉతికిఆరేస్తూ సూర్యవంశీ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. పిచ్‌పై బంతి పడటం ఆలస్యం..తన ట్రేడ్‌మార్క్ షాట్లతో అలవోకగా ఫోర్లు, సిక్స్‌లు కొట్టడంతో ఇంగ్లండ్ బౌలర్లు చేష్టలుడిగిపోయారు.సూర్యవంశీ ధాటికి తొలి 10 ఓవర్లు ముగిసే సరికి భారత్ 79/1 స్కోరు చేసింది. మరో ఎండ్‌లో ఆయూశ్ అండగా మరింత రెచ్చిపోయిన వైభవ్ 32 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. అయితే మరో 50 పరుగులు చేరుకునేం దుకు వైభవ్ 23 బంతులు అవసరమ య్యాయి. అంటే ఈ యువ బ్యాటర్ విధ్వంసం ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చు. 71 బంతుల్లో 151 చేరుకున్న వైభవ్‌ను అడ్డుకునేందుకు ఇంగ్లండ్ ఎన్ని రకాలుగా ప్రయత్నం చేసినా లాభం లేకపోయింది. పోటీపడి సిక్స్‌లు, ఫోర్లు బాదడంతో టీమ్ ఇండియా స్కోరు రాకెట్ వేగాన్ని తలపించింది. డబుల్ సెంచరీ దిశగా సాగుతున్న క్రమంలో లమ్స్‌డెన్ బౌలింగ్‌లో కీపర్ రూ క్యాచ్‌తో వైభవ్ నిష్క్రమించడంతో ఇంగ్లండ్ ఊపిరి పీల్చుకుంది. ఆ తర్వాత వేదాంత్(32), విహాన్(30), అభిజ్ఞాన్(40), కనిశ్క్(37 నాటౌట్) తలా కొన్ని పరుగులు చేయడంతో భారీ స్కోరు సాధ్యమైంది.

**ఫాల్క్‌నర్ పోరాడినా:**

భారీ లక్ష్యఛేదనలో ఇంగ్లండ్‌కు మెరుగైన శుభారంభం దక్కింది. ఓపెనర్లు డాకిన్స్, మూర్స్(17) ధాటి ఆడటంతో ఇంగ్లండ్ దూకుడు కనబరిచింది. వీరికి తోడు మయేస్ (45) ఉన్నంతసేపు బ్యాటు ఝులిపించడంతో ఒక దశలో ఇంగ్లండ్ 173/3 మెరుగ్గా కనిపిం చింది. టీమ్‌ఇండియా బౌలర్ల ధాటికి వరుసగా వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్‌ను ఫాల్క్‌నర్ ఆదుకునే ప్రయత్నం చేశాడు.



# ధనాధన్‌కు సై..నేటినుంచి టీ20 ప్రపంచకప్

## టైటిల్ ఫేవరేట్‌గా భారత్

## అమెరికాతో తొలి పోరు

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్ టోర్నీకి సమయం ఆసన్నమైంది. భారత్, శ్రీలంక ఆతిథ్యంలో శనివారం మెగాటోర్నీ మొదలుకాబోతున్నది. బంగ్లాదేశ్‌పై బహిష్కరణ వేటు, భారత్‌తో తాము ఆడేది లేదంటూ పాకిస్థాన్ బీరాలు, ఐసీసీ కఠిన చర్యలు వెరసి మరికొన్ని గంటల వ్యవధిలో ప్రపంచకప్ సమరం మన ముందుకు రాబోతున్నది. మొత్తం 20 జట్లు పోటీపడుతున్న మెగాటోర్నీలో టీమ్‌ఇండియా డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలో ఉండగా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా కప్ వేటలో కసిగా ఉన్నాయి. 20 జట్లు నాలుగు గ్రూపులుగా ఐదేసి జట్లతో పోటీపడనున్నాయి. క్రికెట్‌ను అన్ని దేశాలకు విస్తరించాలన్న ఐసీసీ భవిష్యత్ ప్రణాళికల నేపథ్యంలో ఈసారి కొత్త జట్లకు అవకాశం కల్పించారు.ప్రతి గ్రూపులో ఒక్కో జట్టు నాలుగేసి మ్యాచ్‌లు ఆడనుంది. ప్రతీ గ్రూపులో టాప్-2లో నిలిచిన జట్లు నేరుగా సూపర్-8కు అర్హత సాధిస్తాయి. ఇందులో నుంచి టాప్-4 సెమీఫైనల్లో నిలుస్తాయి. మార్చి 8వ తేదీన ఫైనల్ పోరు జరుగనుంది. భారత్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుల మధ్య కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి తటస్థ వేదికలో చిరకాల ప్రత్యర్థులు తలపడనున్నాయి. ఒకవేళ పాక్ ఫైనల్ చేరితే భారత్‌లో కాకుండా శ్రీలంకలో మ్యాచ్ జరుగనుంది. ఈసారి భారత్‌లో మొత్తం ఐదు వేదికలు ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్‌లో మెగాటోర్నీ మ్యాచ్‌లు జరుగనుండగా, శ్రీలంకలో కొలంబో, పల్లెకిలె ఆతిథ్యమివ్వనున్నాయి.

**భారత్ వర్సెస్ అమెరికా**

టీ20 ప్రపంచకప్‌లో గ్రూపు-ఏలో ఉన్న డిఫెండింగ్ చాంపియన్ భారత్..తమ తొలి మ్యాచ్‌లో పసికూన అమెరికాతో తలపడనుంది. టైటిల్ ఫేవరేట్లలో ఒకటైన టీమ్‌ఇండియా మెగాటోర్నీని ఘనంగా ప్రారంభిచాలన్న పట్టుదలతో ఉంది. సొంత గడ్డపై తిరుగులేని సూర్య కుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. 2023లో సొంత ఇలాఖాలో అందినట్లే అంది చేజారిన వన్డే ప్రపంచకప్ అభిమానుల మదిలో ఇంకా మెదలుతూనే ఉన్న నేపథ్యంలో భారత్ ఈసారైనా అంచనాలు అందుకుంటుందా అన్నది ఆసక్తికరంగా మారింది.గ్రూపు దశలో అమెరికా, నమీబియా, నెదర్లాండ్స్, పాకిస్థాన్‌తో ఆడనున్న భారత్.. సూపర్-8 చేరడం లాంఛనమే అయినా టోర్నీ సాగుతున్నా కొద్ది మజా మరోస్థాయికి చేరనుంది. అభిషేక్‌శర్మ, ఇషాన్ కిషన్, సూర్యకుమార్, తిలక్‌వర్మ సూపర్ ఫామ్ మీదుండటం టీమ్‌ఇండియాకు కలిసి వచ్చే అంశం. బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ పేస్ దళాన్ని నడిపించనుంది, వరుణ్, కుల్దీప్, అక్షర్ స్పిన్ బాధ్యతలు పంచుకోనున్నారు. మొ త్తంగా సొంత ఇలాఖాలో సత్తాచా టేందుకు భారత్ సై అంటున్నది.

**భారత్ షెడ్యూల్**

| | |
|---|---|
| ఫిబ్రవరి 7: | అమెరికా |
| ఫిబ్రవరి 12: | నమీబియా |
| ఫిబ్రవరి 15: | పాకిస్థాన్ |
| ఫిబ్రవరి 18: | నెదర్లాండ్స్ |

**మ్యాచ్‌లన్నీ స్టార్ స్పోర్ట్స్‌లో**

